ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

నర్వ, అక్టోబర్15: భారత అణుపితామహుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని అదివారం నర్వ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలోని కలాం కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రఫీ, బీఆర్ఎస్ నాయకులు అయ్యన్న, హన్మంత్‌రెడ్డి, శంకర్, నర్సింహ, గ్రామస్తులు పాల్గొన్నారు.

బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

కోయిలకొండ, అక్టోబర్ 15: ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలంటూ సోమవారం నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి కోరారు. ఆదివారం బైక్ ర్యాలీ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలుపించుకొంటామని తెలిపారు. సోమవారం ఉదయం శేరివెంకటాపూర్ అంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభిస్తారన్నారు. ర్యాలీలో బీర్ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం మండల కమిటీ ఎన్నిక

దామరగిద్ద, అక్టోబర్ 15: మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కావలి మొగులప్ప, ఉపాధ్యక్షులుగా జెల్లప్ప, బోయిని రవి, సాయికిరణ్, ప్రధాన కార్యదర్శిగా నీలి వెంకట్రాములు, ఇండ్ల మాణిక్యప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కరాటే అవసరం

మాగనూర్ అక్టోబర్ 15: ఆత్మరక్షణ, శారీరక, మనసిక ధృడత్వానికి కరా టే ఎంతో ఉపయోగపడుతుందని మాగనూర్ ఏఎస్సై మన్నాన్ అన్నారు. అదివారం మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో డ్రాగన్ షోటో ఖాన్ కరాటే ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కరాటే గ్రాండ్ మాస్టర్ సాలం, కరస్పాండెంట్ మధుసూదన్, ప్రిన్సిపాల్ మహేశ్వరి, ఉపాధ్యాయులు సంధ్య, భారతి, ప్రియాంక, నర్సింహులు, బండారి శేఖర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

దామరగిద్దలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధన్వాడలో స్వీట్లు పంచుతున్న నాయకులు

దామరగిద్ద, అక్టోబర్ 15: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం జనరంజక మ్యానిఫెస్టో విడుదల చేయడంతో పాటు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి బీఫాం అందజేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. ఈసందర్భంగా స్థానిక చౌరస్తాలో టాపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆశన్న మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన అవకాశాలన్ని సద్వినియోగం చేసుకొని మళ్లీ ఎస్. రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో...

ధన్వాడ, అక్టోబర్ 15 : ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఫాం ఇవ్వడంతో పాటు జనరంజక మ్యానిఫెస్టో విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తు ఆదివారం బీఆర్ఎస్ నాయకులు పటాకులుకాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకలు పటేల్ నర్సింహులు , శివారెడ్డి, షాకీర్‌ఉసేన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల పునదులు కదులుతాయన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు శాంతికుమార్, బాలరాజు, సురేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, ఎండీ నాసర్, వీరేశ్ కుమార్‌గౌడ్, గోపాల్ గౌడ్ , నర్సింహులు, నగేశ్, భరత్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.

కోస్గిలో...

కోస్గి, అక్టోబర్ 15 : ముఖ్యమంత్రి కేసీఆర్ కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి బీఫాం అందజేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కోస్గి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కోస్గి శివాజీ చౌరస్తాలో పటాకులు పేల్చి స్వీట్లు పంచి పెట్టా రు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శా సంరామకృష్ణ మట్లాడుతూ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మాస్టర్ శ్రీనివాస్, వెంకట్‌నర్సింహులు, బాలేశ్, హన్మంతు, రాజశేఖర్, బుగ్గప్ప, ఉస్సేన్నప్ప, యాదయ్య తదితతరులు పాల్గొన్నారు.

కోయిలకొండలో...

కోయిలకొండ అక్టోబర్ 15: మ్యానిఫెస్టో విడుదలపై బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ఎస్.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కోయిలకొండ వాసి, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి బీఫాం అందజేయడం హర్షణీయమని ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి కన్వీనర్ మల్లయ్య, వైస్ ఎంపీపీ కృష్ణయ్యయాదవ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజా, నాయకులు భీంరెడ్డి, రాజు, లక్కి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి పట్టణంలో...

కోయిలకొండలో...

ఊట్కూర్‌లో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

పేట మండలంలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

కొలువుదీరిన అమ్మవారు

- వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రోత్సవాలు
- దుర్గామాతకు ప్రత్యేక పూజలు

నారాయణపేట టౌన్, అక్టోబర్ 15: పట్టణంలోని బాపూనగర్ చౌడేశ్వరీమాత ఆలయంలో ఆదివారం దుర్గామాత విగ్రహాన్ని భక్తి శ్రద్ధతో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా 108 మంది మహిళలు 108 కళశాలతో పట్టణంలో ఊరేగించి అమ్మవారికి అభిషేకం చేశారు. శక్తిపీఠంలో మహాలక్ష్మి అమ్మవారు బాలా త్రిపురసుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మల్లాంబిక మాత ఆలయంలో అమ్మవారు బాలాత్రిపుర సుందరిగా దర్శనమివ్వగా, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో రజిత కవచ అలంకరణలో, అంబభవాని మందిరంలో శైలపుత్రికా దేవిగా దర్శనమిచ్చిరు.



పేట మండలంలో...

నారాయణపేట రూరల్,అక్టోబర్15: పేట మండలంలోని సింగారం శ్రీగిరి పీఠంభవానీ మాత ఆలయంలో అమ్మవారు బాలత్రిపురసుందరిదేవిగా దర్శనమిచ్చారు.జాజాపూర్ గ్రామంలోని కాట్రిగేరి,అవుసలిగేరిలోని గజలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

దామరగిద్దలో...

దామరగిద్ద, అక్టోబర్ 15: మండంలోని వివిధ దేవాలయాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వాసవిమాత దేవాలయంలో, అంబాభవాని ఆలయంలో అమ్మవారి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

ధన్వాడలో...

ధన్వాడ, అక్టోబర్ 15 : మండలం కేంద్రంలోని బీసీ కాలనీ, మారుతి నగర్, ఎన్‌టీఆర్ కాలనీ, రాజకవాడ, సంత బజార్, లక్ష్మమ్మగడ్డ వీరభద్ర స్వామి ఆలయాల్లో దుర్గ మాత విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.

కోయిలకొండలో...

కోయిలకొండ, అక్టోబర్ 15: మండలంలోని లక్ష్మీనృసింహ స్వామి,వీరభద్రస్వామి,ఆదిఅంజనేయస్వామి ఆలయాలో కలశస్థాపన,అఖండ దీపారాదన,స్వామి వార్లకు అభిశేఖ పూజలను నిర్వహించారు. అంకిళ్ల, అభంగపట్నం, సురారం, గార్లపాడ్ తదితర గ్రామాలో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలను నిర్వహించారు.

మక్తల్‌లో...

మక్తల్/మక్తల్ అర్బన్, అక్టోబర్15: పట్టణంలోని నల్లజానమ్మ , బ్రాహ్మణ వాడలోని శ్రీలక్ష్మివేంకటేశ్వర స్వామి, కన్యకా పరమేశ్వరీ దేవాలయాల్లో నవరాత్రోత్సవాలు ఆదివారం అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఊట్కూర్‌లో...

ఊట్కూర్, అక్టోబర్ 15: మండల కేంద్రంతో పాటు తిప్రాస్‌పల్లి, బిజ్వారం, పులిమామిడి గ్రామాల్లో దుర్గమాత విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజ్వారం త్రిశక్తి పీఠాధిపతి ఆదిత్యపరాశ్రీ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన కన్నుల పండువగా సాగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పేట పట్టణంలో 108 కళ శాలతో మహిళ ల ఊరేగింపు